## క్లుప్తంగా

### స్వయం పాలన దినోత్సవం



గీసుకొండ : మండలంలోని కొమ్మాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి గురువుల మన్ననలు పొందారు. హెచ్‌ఎం చందా రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నేషనల్ మ్యాథ్స్‌డే**

గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హనుమకొండ హంటర్ రోడ్డులోని ప్రాంతీయ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం నేషనల్ మ్యాథ్స్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి పుస్తకాలు, బహుమతులను అందించారు. హెచ్‌ఎం జ్యోతిర్మయి, ఆర్‌ఎస్‌సీ అశోక్, అభినవ్, క్విజ్ మాస్టర్స్‌గా మమత, రతన్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మాంటిస్సోరి హైస్కూల్‌లో..**

నర్సంపేట : నర్సంపేటలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ముందుగా సరస్వతీదేవి చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. క్రమ శిక్షణతో నడుచుకుంటూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బీమా చెక్కు అందజేత



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఆకులతండా గ్రామానికి చెందిన ధరావత్ భీమా ఆరు నెలల క్రితం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాదబీమా చెక్కు రూ.5లక్షల మంజూరు కాగా గురువారం నర్సంపేట విద్యుత్ శాఖ డీఈ సదానందం ఆ చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..**

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన టేకుల లక్ష్మీనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతోంది. కాగా మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 30వేల చెక్కును బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి కేశవరెడ్డి, ఉప సర్పంచ్ మేడి వెంకన్న సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, దేవ్‌సింగ్, భద్రయ్య, గుర్రం రవి, బండి రమేష్ ఉన్నారు.

**కల్యాణలక్ష్మి చెక్కులు..**

రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందికట్ల స్వామి, ఎంపీటీసీ కందికట్ల రాధమ్మ, రాజయ్య, పూస మధు పాల్గొన్నారు.

### రేపు సర్వసభ్య సమావేశం

ఖానాపురం : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18 (శనివారం)న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుమనవాణి తెలిపారు. ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

### ఆరోపణలు సరికాదు

చెన్నారావుపేట : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో డీసీఓగా పనిచేసిన మహేందర్‌రెడ్డి తల్లిదండ్రులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, దివ్యాంగుల చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డిలపై వేసిన ఆరోపణలు సరికాదని టీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెక్కొండ మండలంలోని తండాలో శిశు విక్రయం జరిగి నాలుగు నెలలు దాటుతుంటే ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పెద్దిపై ఇలాంటి ఆరోపణలు చేయకుండా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### 'వరద సాయం ఇవ్వని కేంద్ర ప్రభుత్వం'

నర్సంపేట : గోదావరి వరదల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల సాయం అడిగితే కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఉన్న బీజేపీ పాలిత ఐదు రాష్ట్రాలకు రూ.1,816,16కోట్లను ప్రకృతి వైపరీత్యాల కింద మంజూరు చేసిందన్నారు. కానీ తెలంగాణపై బీజేపీ ప్రభుత్వంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రిపై పిచ్చి విమర్శలు చేస్తే ఊరుకుబోమని తెలిపారు.

# నత్తనడకన అభివృద్ధి పనులు

- డ్రెయినేజీల్లో నిలిచిన మురుగు నీరు
- ఈగలు, దోమలు స్వైర విహారం
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు



డ్రెయినేజీలో పేరుపోయిన చెత్తా చెదారం, మురుగు నీరు

వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి.. ఒక సంవత్సరంలో పూర్తి కావాల్సిన పనులు మూడేళ్లయినా ఇంకా పూర్తికావడం లేదు. అలాగే నిర్మాణం పూర్తైన డ్రెయినేజీల్లో మురుగు నీరు నిలిచి దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.

**పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా..**

పట్టణ అభివృద్ధిలో భాగంగా వరంగల్–ఖమ్మం జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్డు వెడల్పు చేసి డ్రెయినేజీలు నిర్మించారు. సంగెపు వాగు దగ్గర నుంచి మొదలుకుని ఆకేరు వాగు వరకు వీటిని ఏర్పాటు చేశారు. మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు నీరు వాగుల్లోకి వెళ్లడానికి అనువుగా ప్లాన్ రూపొందించారు. అయినా పనులు పూర్తి చేయకపోవడంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న డ్రెయినేజీలో మురుగు నీరు నిలవడంతో పాటు చెత్తా చెదారంతో కూరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో ప్రధాన వ్యాపార కూడలి ఇక్కడే కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో పట్టణ వాసులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. అలాగే వర్ధన్నపేట–జఫర్‌గడ్ రహదారికి ఇరువైపుల ఉన్న డ్రెయినేజీ పరిస్థితి సైతం ఇదే విధంగా ఉంది.

**సమీకృత మార్కెట్ వద్ద మట్టితో పూడ్చారు**

వర్ధన్నపేట అంబేడ్కర్ సెంటర్ వద్ద సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 10రోజుల కింద డ్రెయినేజీలో మట్టితో పూడ్చారు. దీంతో మురుగు నీటితో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మట్టిని తొలగించాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డ్రెయినేజీల్లో మురుగు నీరు నిల్వకుండా చేయడంతో పాటు చెత్తా చెదారం లేకుండా చూసి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. డీసీ తండా శివారు అన్ని తండాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డ్రెయినేజీలు ఉన్న చోట పూడుకుపోయాయి. లేని చోట్ల రోడ్లపై మురుగు నీరు చేరి గిరిజనులు నానాఅవస్థలు పడుతున్నారు.

### డ్రెయినేజీలు కంపు కొడుతున్నాయి



డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తి చేయకపోవడంతో మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దీంతో పట్టణ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి మురుగు నీరు, చెత్తా చెదారాన్ని తొలగించాలి.

– బాల్య విక్రమ్, వర్ధన్నపేట

### రోడ్డు పైకి మురుగు నీరు



తండాల్లో రోడ్లకు ఇరువైపుల ఉన్న డ్రెయినేజీల్లో చెత్తా చెదారంతో పూడుకు పోయాయి. డ్రెయినేజీలు లేని చోట్ల రోడ్లపైకి మురుగు నీరు చేరుతుంది. డ్రెయినేజీలు శుభ్రం చేసి మురుగు నీరు వెళ్లేలా చూడాలి.

– నూనావత్ దేవా, డీసీ తండా

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు

వర్ధన్నపేట : రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలను తొలగించక పోవడంతో అవి ప్రమాదకరంగా మారాయి. వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారికి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించలేదు. వర్ధన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారిని మున్సిపాలిటీ అధికారులు వెడల్పు చేశారు. అయితే రోడ్డు వెడల్పుతో పాటు విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉన్నాయి. ప్రస్తుతం వెడల్పు చేసిన రోడ్డులో మట్టిని తొలగించి ఆ స్థానంలో బీటీ రోడ్డు పనులను చేపట్టారు. విద్యుత్ స్తంభాలు ఉండగానే బీటీ రోడ్డు పనులు చక చకా సాగుతున్నాయి. దీంతో రోడ్డుకు మధ్యగా విద్యుత్ స్తంభాలు అలాగే ఉండిపోయాయి. బీటీ వేశాక విద్యుత్ స్తంభాలు తొలగించాలంటే ఆ స్థానాల్లో గుంతలు తవ్వాల్సిందే. దీంతో నడి రోడ్డుపై గుంతలు పడే అవకాశం ఏర్పడుతుంది. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా బీటీ రోడ్డు వేసే ముందునే విద్యుత్ స్తంభాలను తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలోనే ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

## రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న

**అధికారులను నిలదీసిన సభ్యులు**

నల్లబెల్లి : మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. ఎంపీపీ ఊడుగుల సునీత అధ్యక్షతన ఎంపీడీఓ సమావేశ మందిరంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏఓ పరమేశ్వర్, ఎంఈఓ సత్యనారాయణ, మిషన్ భగీరథ ఏఈ సతీష్ తమ ప్రగతి నివేదికలు చదువుతుండగా సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారు. మిరప తోటల్లో వైరస్ కారణంగా పంట దిగుబడి రావడంలేదని, రైతులు తమ సమస్యలు చెబుకుందామన్నా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు కానరావడంలేదని వాపోయారు. అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చి పూర్తి చేశాం. కానీ నేటికి ఆన్‌లైన్ చేయలేదని రంగాపురం, నల్లబెల్లి, కొండాయిల్‌పల్లి, మామిండ్లవీరయ్యపల్లి, రేలకుంట, బుచ్చిరెడ్డిపల్లి గ్రామాల సర్పంచ్‌లు మండిపడ్డారు. అధికారుల వైఖరిని నిరసిస్తూ మండల సభను బహిష్కరిస్తున్నట్లు సర్పంచ్‌లు ప్రకటిస్తూ నిరసన వ్యక్తం చేశారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ సునీత సర్పంచ్‌లతో చర్చించారు. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో సమస్యలపై చర్చిద్దాం. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపులు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సర్పంచ్‌లు శాంతించారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ వేసవిలో ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చూడాలని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గందె శ్రీలత, ఎంపీడీఓ విజయ్ కుమార్, తహసీల్దార్ దూలం మంజుల, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులపై రైతుల ఆగ్రహం



పనులను అడ్డుకుంటున్న రైతులు

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని చౌటపల్లి నుంచి చింతనెక్కొండ వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులపై గురువారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు బిల్లా రఘుమోహన్, బోడ రవి, ఇరుకు పాపారావులు మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణం నాణ్యతతో వేయడం లేదని తెలిపారు. నాణ్యతలో నిర్లక్ష్యం చేస్తున్నారని బుధవారం రోజున సైతం అడ్డుకున్నప్పటికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం నాణ్యతతో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరినేని సంపత్‌రావు, చింతకాయల రాములు, పేరాల దేవేందర్‌రావు, ఈద్దం రాజు, బిల్లా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## హద్దు రాళ్లు తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



హద్దు రాళ్లను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ శివారులోని సర్వేనెంబర్ 117లో అసైన్డ్ భూమిలో అక్రమంగా వెంచర్ హద్దు రాళ్లను నర్సంపేట తహసీల్దార్ రామ్మూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తొలగించారు. గురువారం సాక్షి దినపత్రిక 'ఏజెన్సీలో రియల్ దందా' అని ప్రచురితమైన శీర్షికకు స్పందించిన తహసీల్దార్ తమ సిబ్బందితో వెళ్లి వెంచర్‌ను పరిశీలించి హద్దు రాళ్లు తొలగించారు. తహసీల్దార్ మాట్లాడుతూ పీసా చట్టం పరిధిలోని అసైన్డ్ భూమి అని ఇందులో ఎవరు అమ్మకాలు, కొనుగోలు చేయకూడదన్నారు. ఎవరైనా అక్రమంగా వెంచర్లు చేసిన, హద్దు రాళ్లు వేసిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అసైన్డ్ భూమి ఎవరు కొనుగోలు చేయకూడదని బోర్డును ఏర్పాటుచేయాలని తహసీల్దార్ ఆర్ఐ రజాక్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్ఏలు కందికొండ అనిల్, బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి

నల్లబెల్లి : రైతుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 95మంది రైతులకు మంజూరైన సబ్సిడీ మోటార్లను మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస రావుతో కలిసి గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి సబ్సిడీ మోటార్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, హెచ్‌ఓ తిరుపతి, ఏఓ పరమేశ్వర్, ఏఈఓ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ నానబోయిన రాజారాం, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



వర్ధన్నపేట : రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అతడికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం వర్ధన్నపేటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సంగెం మండలం తీగరాజుపల్లి శివారు తండాకు చెందిన బానోత్ రాజు, ధనూజా వర్ధన్నపేట నుంచి తమ గ్రామానికి బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో వర్ధన్నపేట ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లడానికి రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన కొమురయ్య రోడ్డు దాటుతుండగా కొమురయ్యకు బైక్ ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న బానోత్ రాజుకు సైతం గాయాలయ్యాయి. వెంటనే కొమురయ్యను వరంగల్ ఎంజీఎంకు తరలించగా రాజును స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు.

## ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

**ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి**



మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : ప్రజల నడ్డి విరిచి దోపిడికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని బొల్లికొండ, గొట్లకొండ గ్రామాల్లో గురువారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ.. గిరిజన తండాల్లో అనేక మందికి ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి, జీవనం సాగిస్తున్నారన్నారు. వలసలను నివారించలేని సీఎం కేసీఆర్ గిరిజనుల కోసం ఎంతో కృషి చేశాయని చెప్పడం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా గిరిజనులందరికి పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పి ఇప్పటికి ఆ ఊసే ఎత్తక పోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుక రావడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పాటుపడాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, సర్పంచ్ బానోత్ శ్రీధర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, నాయకులు హరిప్రసాద్, మహిపాల్‌రెడ్డి, వెంకన్న, బండి శివకుమార్, సాయికృష్ణ, ప్రశాంత్, శ్రావణ్, రత్నం, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

గీసుకొండ : రానున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గీసుకొండలో మండల క్లస్టర్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల పోలింగ్ బూత్ సశక్తికరణ్ అభియాన్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, అల్పకాలిక్ విస్తారక్ వర్క్ షాపులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తలు, నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 31మందితో కూడిన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, కంది క్రాంతికుమార్, పగడాల రాజ్‌కుమార్, గట్టికొప్పుల రాంబాబు, ఆరకట్ల ప్రవీణ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సంగెం: మహిళలకు షీల్డ్ అందజేస్తున్న ఎంపీపీ



రాయపర్తి: కుట్టు శిక్షణ పొందిన మహిళలతో ఎంపీపీ, జెడ్పీటీసీ

సంగెం : సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. గురువారం మండలంలోని మొండ్రాయిలో గ్రామ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మారుతున్న సమాజానికి అనుగుణంగా అన్ని రంగాల్లో సగ భాగంగా చేరి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పలువురు మహిళలకు షీల్డ్‌లు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణిమొగిళి, ఏపీఎం కిషన్, మహిళలు పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి**

రాయపర్తి: ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘం సభ్యులకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఏపీఎం పులుసు అశోక్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, సీసీ యాదగిరి, సీఏలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం



సాయం అందిస్తున్న మహిళా సంఘం సభ్యులు

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన ఐత ఐలయ్య ఇటీవల మృతిచెందగా మహిళా సంఘాల సభ్యులు, అంబేడ్కర్ సంఘం నాయకులు గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు రూ.13వేలు, అంబేడ్కర్ సంఘం సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, పీరని ప్రవీణ్, ఎరగాల బాబు, కొండేటి సూరి, ఐత బ్రహ్మం, గడ్డం కుమార్, ఐత నల్లయాకయ్య, మహేష్, పీరని యాకయ్య, మచ్చ భాస్కర్, ఐత సంపత్, జల్గం లావణ్య, ఐత లక్ష్మి, రజిత, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ప్రజాసంఘాల వినతి**



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్సంపేట : నర్సంపేట పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీరప్రకాశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో గురువారం తడుగుల విజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మోడల్ సిటీలో భాగంగా ఇప్పుడున్న అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగిస్తూ కొత్త అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారనే ప్రకటనలు దళిత బహుజన వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరిచే విధంగా ఉందన్నారు. అభిప్రాయ సేకరణ లేకుండా అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించరని అభిప్రాయపడ్డారు. నర్సంపేట అభివృద్ధిలో అన్ని ప్రజా సంఘాల భాగస్వామ్యం ఉండాలన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి 45సంవత్సరాల చరిత్ర ఉందని గుర్తు చేశారు. పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అందుకు ప్రభుత్వం ఎన్ని రూ.లక్షలు కేటాయిస్తోందని, ప్రజా సంఘాల భాగస్వామ్యం ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారో ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. గత పాలకులు అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించడానికి చేసిన ప్రయత్నాలను దళిత సంఘాలు తిప్పికొట్టాయని గుర్తు చేశారు. విగ్రహ తొలగింపు కార్యక్రమం చేపట్టాలని ఆలోచిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ విగ్రహ ఏర్పాటునకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాంస్య విగ్రహ ఏర్పాటుకు హడాక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లుగా దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీరప్రకాశ్, ద్యాగల శ్రీనివాస్, తేజావత్ వాసునాయక్, షేక్ జావిద్, సాంబరాతి మల్లేషం, తడుగుల విజయ్, జేతురాంనాయక్, అందె రవి, గద్ద ఎల్లయ్య, బొట్ల నరేష్, బాణాల శ్రీనివాస్, గునిగంటి ఈశ్వర్, జలగం రమేష్, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, గాదె ఇసాక్, మునిగే యాకుబ్, గౌరవ సలహాదారులుగా రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ, ఆర్‌పీఐ(ఏ) రాష్ట్ర నాయకులు జన్ను సాంబయ్య, దళితరత్న బొట్ల కేదారి, బోయిని నారాయణ, చిర్రా సారయ్యలను ఎన్నుకున్నారు.

## కఠిన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట : విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిస్తే పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మండిపడ్డారు. ఈ మేరకు పట్టణంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగాలు వచ్చేలా పేపర్ లీకేజీ చేయడం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. దీనికి కారణమైన బాధితులపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం బాధ్యత వహించాలి**

చెన్నారావుపేట : ఏఈ ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వం బాధ్యత వహించాలని అక్కల్‌చెడ కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు పులిశేరు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఏఈ పరీక్షల కోసం 55,000 మంది నిరుద్యోగులు పరీక్ష రాస్తే అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.